




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








సంపుటి - 04 సంచిక - 316 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం 25 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-


# సనాతన ధర్మంపై మాట్లాడితే సహించం



- లడ్డూ అపవిత్రంతో మనసులు గాయపడ్డాయి
- సెక్యులరిజం అంటే వన్‌వే కాదు..టూ వే
- పొన్నవోలు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి
- ప్రకాశ్ రాజ్ నీతులు చెప్పడం మానండి
- ధర్మారెడ్డి ఎక్కడ గయబ్ అయ్యారో తెలీదు
- ధర్మానికి అపసచారం జరిగినప్పుడు హిందువులు గొంతెత్తాలి
- విజయవాడ కనకదుర్గమ్మ పాదాల చెంత..పవన్ కళ్యాణ్ ఆవేదన






విజయవాడ,సెప్టెంబర్ 24(ఆర్ఎన్ఎ): సనాతన ధర్మంపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఘాటుగా హెచ్చరించారు.తప్పు జరిగిందంటే ప్రాయశ్చిత్తం చేసుకోండి.. లేకుంటే మౌనంగా ఉండాలంటూ వైసీపీ నాయకులకు చురకలంటించారు. సనాతన ధర్మంపై పోరాటం చేయగలిగితే నన్నెవరూ ఆపలేరన్నారు. ఈ నేల అన్ని మతాలను గౌరవిస్తుందని, ధర్మానికి విఘాతం కలిగినప్పుడు అందరూ మాట్లాడాలని చెప్పారు. తప్పు చేసిన వాళ్ల నాశనం మొదలైందని చెప్పారు. తిరుమల లడ్డూలో కల్తీ నేపథ్యంలో ప్రాయశ్చిత్త

## తిరుపతిలో స్వామిజీల నిరసన

- గత పాలకమండలినపై చర్యలకు డిమాండ్



**తిరుపతి అక్షర విజేత,**

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై స్వామిజీలు నిరసన బాటపట్టారు. ఏపీ, తెలంగాణ సాధు పరిషత్ ఆధ్వర్యంలో తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనం ఎదుట స్వామిజీలు ఆందోళనకు దిగారు. లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆలయాల్లో అన్యమతస్థులను ఉద్యోగులుగా నియమించవద్దని డిమాండ్ చేశారు. టీటీడీ మాజీ చైర్మన్లు వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, అప్పటి ఈవోలు జవహర్ రెడ్డి, ధర్మారెడ్డి తరదితరులపై చర్యలు తీసుకోవాలన్నారు. సేవ్ తిరుమల.. సేవ్ టీటీడీ నినాదాలతో హోరెత్తించారు. వారితో టీటీడీ ఈఓ శ్యామలరావు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా గత పాలకమండలిపై చర్యలు తీసుకోవాలని ఈఓకు వినతిపత్రం సమర్పించారు.

## ప్రధాని మోడీ అమెరికా పర్యటన విజయవంతం

- ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపిన బాబు

**అక్షర విజేత, అమరావతి,**

అమెరికా పర్యటన ముగించుకున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భారత్‌కు తిరిగివస్తున్నారు. ఈ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు ఆయనకు 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. 'విజయవంతంగా అమెరికా పర్యటన ముగించుకొని భారత్‌కు విచ్చేస్తోన్న ప్రధాని మోదీకి స్వాగతం. ఆయనలాంటి గొప్ప రాజనీతిజ్ఞుడి నాయకత్వంలో పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నా. ప్రపంచంలో భారత్ స్థానాన్ని బలపరచడంతోపాటు ప్రపంచ నాయకుడిగా ఎదిగారు. దేశాలను, జాతులను ఐక్యం చేయడంలో ప్రధాని కృషి ప్రశంసనీయం. ఐక్యరాజ్య సమితిలో ప్రధాని ప్రసంగం.. రాబోయే రోజుల్లో ప్రపంచవేదికపై మనం పోషించబోయే పాత్రకు సాక్ష్యంగా నిలుస్తోంది'అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



## హిందువుల మనోభావాలు దెబ్బతీసారు

- జగన్‌కు పంది మాంసం తినే అలవాటుంది
- మాజీ ఎమ్మెల్యే వర్మ సంచలన వ్యాఖ్యలు

**కాకినాడ,అక్షర విజేత,**

తిరుపతి లడ్డు ప్రసాదం కల్తీ వివాదం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్మోహన్ రెడ్డి పంది మాంసం తింటాడని వ్యాఖ్యానించారు. ఆయనకు ఫోర్క్ తినడం అలవాటు అన్నారు. సాక్షాత్తు ప్రపంచ ఇలవేల్పుగా కొలిచే వెంకటేశ్వర స్వామి ప్రసాదంలో పంది కొవ్వును కలిపించి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని మండిపడ్డారు. ఏకంగా 15 లీటర్ల పాలు కాస్తే కూడా ఒక కిలో నెయ్యి తయారు కాదని, అలాంటిది రూ.320కి కిలో నెయ్యి ఎలా సరఫరా చేయగలుగుతున్నారని ప్రశ్నించారు. ఈ విషయాన్ని



# హిందువుల మనోభావాలు దెబ్బతీసారు

## - జగన్‌కు పంది మాంసం తినే అలవాటుంది

## - మాజీ ఎమ్మెల్యే వర్మ సంచలన వ్యాఖ్యలు

కాకినాడ,అక్షర విజేత,

గత ప్రభుత్వం గమనించకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. రానున్న రోజుల్లో క్వాలిటీ నెయ్యి తయారు చేయడానికి ఎంత ఖర్చు అవుతుందో గుర్తించి దానికంటే తక్కువకు టెండర్ వేసిన టెండర్ దారులను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కల్తీ జరిగిన సమయంలో ఉన్న కాంట్రాక్టర్లు అందరిని పీడీ యాక్ట్ పెట్టి అరెస్ట్ చేయాలని వర్మ అన్నారు. ఆలయాల్లో జరిగే కార్యక్రమాల్లోగాని, తీర్థ ప్రసాదాల్లో కానీ అవినీతికి పాల్పడిన వారిపై పిడి యాక్టు పెట్టాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో నువ్వు ప్రసాదంలో ఏమైనా కలుపుకో నాకు ఎంత ఇస్తావు అనే ధోరణిలో టెండర్లు సాగాయని విమర్శించారు. మేం పురుగుల మందు ఇస్తే జగన్మోహన్ రెడ్డి తాగుతారా..? అని నిలదీశారు.

# వ్యక్తిత్వ వికాసమే...మన భవితకు మూలం

## - జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



అక్షర విజేత:విజయనగరం జిల్లా ప్రతినిది:

విద్యార్థులు డ్రగ్స్‌గంజాయికి బానిసలయ్యి జీవితాలు పాడు చేసుకోవద్దని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హితవు పలికారు. చట్టంలో అన్ని శిక్షలలో కంటే డ్రగ్స్ కేసుకే ఇరవైసంవత్సరాల శిక్ష పడుతుందని, ఒక్కసారి డ్రగ్స్‌కి అలవాటు పడి కేసుల్లో చిక్కుకుంటే జీవితంలో ఏ ఉద్యోగానికి అర్హత ఉండదని సూచించారు. రోటరీ క్లబ్ విజయనగరం ఆద్వర్యంలో ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్‌చే విద్యార్థిని విద్యార్థులకి వ్యక్తిత్వ వికాస తరగతలు నిర్వహించే మెగా ఇంపాక్ట్ మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. రోటరీ అంతర్జాతీయ జిల్లా గవర్నర్ డాక్టర్ మళ్ల వెంకటేశ్వర రావు ప్రసంగిస్తూ మన మాట మనకి,సమాజానికి,దేశానికి ఉపయోగపడాలి అని అన్నారు. ఇంపాక్ట్ స్పీకర్స్ గంపా నాగేశ్వర రావు శ్రీనివాస్ సోనూ తదితరులు ప్రసంగాలు విద్యార్థిని విద్యార్థిలని ఆకట్టుకున్నాయి సుదీర్ సంద్ర మాట్లాడుతూ సమాజంలో యువత పదిమందికి ఒక విజేతగా కనపడాలి, అని విలన్‌గా ఉండకూడదని అన్నారు. మీ పేరు ముందు ఇంటిపేరు తల్లి తండ్రులు ఇస్తే పేరు వెనక డిగ్రీలు మనం కష్టపడి సంపాదించుకోవాలని అన్నారు.జగన్ గురూజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వస్త్రాలంకరణ లో జాగ్రత్త గా ఉండాలి అని హితవు పలికారు మన నడవడిక సమాజంలో మనకి గుర్తింపు నిస్తుందని తెలిపారు,గంపా నాగేశ్వర రావు మాట్లాడుతూ మనకోసం మనం కష్టపడితే పదిమందికి మనమే ఉద్యోగాలు కల్పిస్తామని మనం వేరేవారి కోసం కష్టపడితే ఒక ఉద్యోగిగా మాత్రమే మిగిలిపోతామని అన్నారు. అనంతరం క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వినోద్ కుమార్ నాగ ప్రకాష్‌లు వక్తలని సత్కరించారు.

# ఇంటి పరిసరాల్లో ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి

అక్షరవిజేత .రామకుప్పం:-



మండల పరిధిలోని 23 పంచాయతీల్లోని గ్రామాల్లో సంపూర్ణ పారిశుద్ధం చేపట్టాలని మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పారిశుద్ధంపై కార్మికులు ప్రజాప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. ఇంటి పరిసరాల్లో ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల వల్ల విష జ్వరాలు ప్రబలుతుందన్నారు. తగు జాగ్రత్తలు తీసుకొని ఎప్పటికప్పుడు వైద్య చికిత్సలు అందించుకోవాలన్నారు. అదేవిధంగా మండలంలోని ఉన్సిగాని పల్లి పంచాయతీలో ఎన్టీఆర్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 110 మంది చికిత్స అందించారు. కార్యక్రమంలో నరసింహులు,సీతాపతి, సర్పంచ్ మురళి, రామ్మూర్తి, జయశంకర్, వెంకటరమణ, కృష్ణారెడ్డి మనేష్, మహేంద్ర నాయుడు, గోపాల్ రెడ్డి, షణ్ముగం, గోపి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# లఘు సంప్రోక్షణ శాంతి హెూమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

- తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదం అపవిత్రం పైద్వారకాతిరుమల చిన్న వెంకన్న ఆలయంలో పూజలు

అక్షర విజేత, దేవరపల్లి



ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల చిన్న వెంకన్న ఆలయంలో సోమవారం. లఘు సంప్రోక్షణ మహా శాంతి హెూమంలో పాల్గొన్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుఅనంతరం సెంట్రల్ స్టోర్లో లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యి డబ్బాలను పరిశీలించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుప్రసాదాల తయారీ కేంద్రంలో తయారవుతున్న ప్రసాదాలను పరిశీలించిన ఎమ్మెల్యే మద్దిపాటి ఆయన వెంట దేవస్థానం ఈవో ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

# మహా రుద్రాభిషేకం ఆహ్వాన పత్రిక డీఈఓకు అందజేత



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

ఈనెల 28 న హుజూర్‌నగర్‌లోని నిర్వహించే మహా రుద్రాభిషేకం కార్యక్రమంలో భాగంగా సోమవారంలో కలెక్టర్ కార్యాలయంలో డీఈవో అశోక్‌కు మహా రుద్రాభిషేకం నిర్వహణ కమిటీ ఆహ్వాన పత్రిక అందించారు. అనంతరం కమిటీ నిర్వహణ సభ్యులు మాట్లాడుతూ.. మహా రుద్రాభిషేకం ఒక గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమం అని అన్నారు. కార్యక్రమంలో గుండా శ్రీను, ప్రభాకర్, అశోక్, విజయ్, సుధాకర్ పాల్గొన్నారు.

# సనాతన ధర్మంపై మాట్లాడితే సహించం

దీక్ష చేపట్టిన పవన్ కల్యాణ్.. విజయవాడ కనకదుర్గ ఆలయంలో శుద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇంద్రకీలాద్రి దుర్గమ్మ సన్నిధిలో మెట్లను శుభ్రం చేశారు. ఆ తర్వాత మెట్లకు పసుపు రాసి కుంకుమ బొట్లు పెట్టారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య మెట్ల పూజ చేశారు. అనంతరం కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఈ దేశంలోని సగటు హిందువుకు వేరే మతం, వ్యక్తి మీద ద్వేషం ఉండదు. సనాతన ధర్మం పాటించే వ్యక్తులు ఇతర మతాలను గౌరవిస్తారు. వైసీపీ పాలనలో ఆలయాల్లో తప్పు జరిగిందని చెబితే అపహాస్యం చేసేవారు. హైందవ ధర్మాన్ని కాపాడతామని సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి బాధ్యత తీసుకు న్నారు. అపవిత్రం జరిగిందంటే బాధ్యత ఉన్న వ్యక్తులు సమాధానం చెప్పాలి. నాపై విమర్శలు కాదు.. అపవిత్రం జరిగిందని తెలిసినప్పుడు మీ బాధ్యతేంటి?. లడ్డూ ప్రసాదంలో అపవిత్రం జరిగిందంటే చాలా ఆవేదన కలుగుతోంది. సాటి హిందువులు.. తోటి హిందువులను దూషించడం మంచి పద్ధతి కాదు. బాధ్యత తీసుకున్న వాళ్లనే నేను నిందిస్తున్నా. ఇప్పటికీ వైసీపీ నేతలు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సున్నిత అంశాలపై పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వ్యాఖ్యలు బాధాకరం. తిరుమల లడ్డూపై ఆయన ఢిల్లీలో మాట్లాడారు. ఇలాంటి పరిస్థితుల్లో మౌనం దాటి పొగరుగా మాట్లాడితే ఊరుకునేది లేదు. విమర్శించే వైసీపీ నాయకులకు చెబుతున్నా.. సనాతన ధర్మం జోలికి రావద్దు. తప్పు జరిగితే ఒప్పుకోండి. లేకపోతే సంబంధం లేదని చెప్పండి. అంతేగాని అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకునేది లేదని స్పష్టంగా చెబుతున్నా. పొన్నవోలు కూడా హిందువే.. నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకోం. అపవిత్రం జరిగినప్పుడు మాట్లాడితే తప్పా?. అని ప్రశ్నించారు. నటుడు ప్రకాశ్‌రాజ్‌కు కూడా చెబుతున్నా.. మీరంటే మాకు గౌరవం ఉంది. సున్నిత అంశాలపై విషయం తెలుసుకుని మాట్లాడాలి. సెక్యులరిజం అంటే సనాతన ధర్మానికి విఘాతం కలిగినా నోరు మూసుకుని కూర్చోవాలా అని ప్రశ్నించారు. ఇస్లాం, క్రిష్టియన్ మతాల్లో ఇలాగే జరిగితే ఊరుకుంటారా..వారిని నోరుమూయించగలారా అన్నది ఆలోచించాలన్నారు. ప్రకాశ్‌రాజ్‌తో పాటు అందరికీ చెబుతున్నా.. విమర్శలకు ముందు ఏం జరిగిందో తెలుసుకోండి. సనాతన ధర్మంపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు. తప్పు జరిగిందంటే ప్రాయశ్చిత్తం చేసుకోండి. లేకుంటే మౌనంగా ఉండండి. తప్పు చేసిన వాళ్ల నాశనం మొదలైంది. విచారణకు రావాలంటే సుబ్బారెడ్డికి రికార్డులు ఇవ్వాలట. మీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు మాకు రికార్డులు ఇచ్చారా?. ధర్మారెడ్డి ఎక్కడో కనిపించట్లేదు. తిరుమలను ఇష్టారాజ్యంగా మార్చేశారు. సనాతన ధర్మంపై పోరాటం చేయగలిగితే నన్నెవరూ ఆపలేరు. ఈ నేల అన్ని మతాలను గౌరవించేది. ధర్మానికి విఘాతం కలిగినప్పుడు అందరూ మాట్లాడాలి' అని పవన్ కల్యాణ్ అన్నారు. సగటు హిందువుకు ఎలాంటి భయం, ఇతర మతాల పైన ద్వేషం ఉండదు. కనకదుర్గమ్మ రథం సింహాలు మాయమైతే వైసీపీ నేతలు అపహాస్యం చేశారు. వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి మతం పుచ్చుకున్నారా లేదా నాకు తెలీదు. జగన్‌ను నేను ఎత్తి చూపడం లేదు... మీ సమయంలో జరిగిన అపచారంపై స్పందించాలని అన్నారు. సెక్యూలరిజం అన్ని వైపుల నుంచి రావాలన్నారు. సాటి హిందువు లు తోటి హిందువులను తిట్టడం ఆక్షేపణీయమన్నారు. మసీదులో చిన్న అపచారం జరిగితే ఇలాగే మాట్లాడతారా.. హిందువుల పట్ల ఎలా మాట్లాడతారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సెక్యులరిజం టూవే.. వన్ వే కాదు.. ప్రకాష్ రాజ్ అంటే గౌరవం ఉంది.. కానీ ఆయన సరిగా మాట్లాడాలి. సనాతన ధర్మంపై దాడి జరిగినప్పుడు మాట్లాడకూడదా. మేం చాలా బాధపడ్డాం.. మీకు ఇది ఇదంతా హాస్యం కావచ్చు. మాకు ఇదంతా చాలా బాధను కలిగించింది. ఇష్టానికి సనాతన ధర్మం పై మాట్లాడుతున్నారు. మీరు సరస్వతీ దేవి, దుర్గాదేవిలపై జోకులు వేస్తారా. సనాతనధర్మ రక్షణ అనేది గుడికెళ్ళే ప్రతీ హిందువు బాధ్యత కాదా. పొన్నవోలు మదమెక్కి మాట్లాడుతున్నారు. నా మీద కోర్టులో కేసులేసుకోండి.. సనాతన ధర్మం గురించి మాట్లాడితే రోడ్లమీదకు లాగుతాం' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ధర్మారెడ్డి హిందువా.. బిడ్డ చనిపోయిన పదకొండు రోజుల్లోపు గుడికి వచ్చేస్తారా. ఇస్లాం, ముస్లింలకు జరిగితే ఇలాగే ఉంటారా. సనాతన ధర్మం కోసం పోరాటం చేస్తే.. చనిపోవడానికి సిద్ధం నేను. మీ ప్రభుత్వాన్ని పడకొట్టిన మేము.. ఏమీ చేయలేం అనుకుంటున్నారా. మీ మౌనంతో తరాలు నాశనం అయిపోతాయి.. భారతదేశపు సినిమా అభిమానులు అందరూ హిందువులు కాదా. ఇస్లాం మీద గొంతెత్తితే రోడ్లమీదకు వచ్చి కొడతారని మీకు భయం. ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా సైలెంట్‌గా ఉండాలి... మాట్లాడితే చాలా మంచిగా మాట్లాడాలి. నిన్న సినిమా ఫంక్షన్ లో లడ్డు గురించి మాట్లాడారు

## రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో

# కదిలిన జిల్లా యంత్రాంగం

## - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

అక్షరవిజేత,భీమవరం:



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారని వారు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందనే మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులకు మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో భాగంగా సోమ, మంగళవారాల్లో జిల్లా వ్యాప్తంగా ఏడు వైద్య శిబిరాలను నిర్వహించి 1,074 మంది పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. మొదటి రోజు సోమవారం భీమవరం మున్సిపల్ కార్యాలయంలో, ఏరియా హాస్పిటల్స్ తాడేపల్లిగూడెం, పాలకొల్లు, నర్సాపురం, ఆకువీడు, పెనుగొండలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలు నందు 505 మందికి, అలాగే రెండో రోజు మంగళవారం భీమవరం ప్రభుత్వ ఆసుపత్రితో పాటు మిగతా ఏరియా హాస్పిటల్స్ లో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలు నందు 569 మందికి వైద్య పరీక్షలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. గత రెండు రోజులుగా నరసాపురంలో 181 మందికి, తాడేపల్లిగూడెంలో 261, ఆకివీడులో 43, పెనుగొండలో 100, తణుకులో 164, భీమవరంలో 216, పాలకొల్లులో 109 మంది పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలను నిర్వహించడం జరిగిందని, రిపోర్టులు ఆధారంగా వారికి వైద్య సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి విభాగంలో స్పెషలిస్ట్ డాక్టర్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఏదైనా వ్యాధిని గుర్తిస్తే వారు పూర్తిగా ఆరోగ్యవంతులు అయ్యే వరకు నిరంతర వైద్య సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. స్త్రీవ్యాధులకు గైనకాలజిస్టులను, అలాగే జనరల్ మెడిసిన్, డెర్మటాలజీ, ఆర్థోపెడిక్, ఈ ఎన్ టి, ఆప్తమాలజీ విభాగాలలో నిపుణులైన వైద్యులను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్క పారిశుద్ధ్య కార్మికుడు ఆరోగ్యంగా ఉండేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# రాధా మనోహర్ దాస్. పై వెంటనే చర్యలు చేపట్టాలి



అక్షర విజేత రాయదుర్గం రాయదుర్గం ప్రతినిధి

రాయదుర్గం పట్టణంలోని ఎస్సై కు వినతిపత్రం అందరికీ ముస్లిం సోదరులు. ఇందు మహాగణపతి ఉత్సవాల్లో భాగంగా మొన్న జరిగిన కార్యక్రమంలో రాధా మనోహర్ దాస్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ కు వినతిపత్రం అందించారురాయదుర్గం పట్టణంలోని దర్గా నిర్వాహకులం. హిందూ, ముస్లిం సోదరులు ఎంతో ప్రశాంతంగా, సఖ్యతతో నివసిస్తున్నాము. అన్నారు దర్గా ఉత్సవాలకు హిందూ సోదరులు కూడా పెద్ద సంఖ్యలో హాజరవుతారు, అలాగే మేము కూడా వారి పండుగలకు హాజరవుతాము. ఇలాంటి మంచి మత సామరస్యానికి సాక్ష్యంగా ఉన్నా పట్టణంలో, ఇటీవల మహాగణపతి ఉత్సవాల్లో భాగంగా జరిగిన ఒక కార్యక్రమంలో రాధా మనోహర్ దాస్ చేసిన వ్యాఖ్యలు మాకు బాధకరం అన్నారురాధా మనోహర్ దాస్ శవం దర్గాలో ఉంటాదని, దర్గాకి వెళ్లడం దరిద్రం అంటించుకోవడమే అని చేసిన అసభ్యకరమైన వ్యాఖ్యలు ముస్లింల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశారు ఇలాంటి వ్యాఖ్యలు మత సామరస్యాన్ని భంగం చేసే విధంగా ఉన్నాయి మరియు సామాజిక అసౌహార్యం పెంచే అవకాశముంది. ఉంది అన్నారు ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి ప్రవర్తనపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకూడదు వెంటనే వారు పై చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు

# జిల్లాలో హెూటల్స్, బేకరీలు, స్వీట్ షాపుల్లో నిల్వపదా ర్థాలను అమ్మితే కఠిన చర్యలు

## - జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

అక్షరవిజేత,భీమవరం:



భీమవరం పట్టణంలో ఉండి రోడ్డులో ఉన్న స్పైస్ మ్యాజిక్ రెస్టారెంట్ ను మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. రెస్టారెంట్ లో ఉన్న పదార్థాల ప్యాకెట్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కొన్ని హెూటల్స్ లో నిల్వ ఆహార పదార్థాలు వండి అమ్మడం కారణంగా ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. ఈరోజు తనిఖీ లో భాగంగా స్పైస్ మ్యాజిక్ రెస్టారెంట్ లో మటన్ కర్రీ, చిల్లీ పౌడర్ శాంపుల్స్ తీయించడం జరిగిందన్నారు. తీసిన శాంపిల్స్ను ల్యాబ్ కు పంపడం జరుగుతుందని, పరీక్షలలో కల్తీ అని తేలితే రిపోర్టులు ఆధారంగా తగు చర్యలు తీసుకుంటాం అన్నారు. రోజులు కొద్ది మాంసము, ఆహార పదార్థాలను ఫ్రిజ్ లలో నిల్వ ఉంచి ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. ఆహార పదార్థాలపై ఫుడ్ కలర్స్ పూసి తాజాగా ఉన్నట్లు చూపిస్తున్నారని, ముందు రోజు తయారు చేసిన పదార్థాలను ప్రజలకు పెట్టినట్లు ఎక్కడైనా నిర్ధారణ అయితే వారిపై ఎఫ్.ఎస్.ఎస్.ఏ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆహార పదార్థాలలో అనారోగ్యానికి దారి తీసే ఫుడ్ కలర్స్ ను వాడుతున్నారన్నారు. ఫుడ్ కలర్స్ వలన క్యాన్సర్ ఉంటి రోగాలు వస్తాయన్నారు. అలాగే టేస్టింగ్ సాల్ట్ వినియోగం కూడా జరుగుతుందని, దీనివలన ఎన్నో అనారోగ్యాలకు పూరి కావడం జరుగుతుందన్నారు. ఫుడ్ కలర్స్ ను, టేస్టింగ్ సాల్ట్ ను వినియోగించవద్దని ఆదేశించారు. హెూటల్లో యజమానులు ఆహార పదార్థాలు తయారు చేసే గదులు అపరిశుభ్రంగా ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే హెూటల్ పరిసరాలు శుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రజలకు తాజాగా వేడిగా ఉన్న పదార్థాలను మాత్రమే అందించాలని సూచించారు. స్వీట్ షాపులు, బేకరీలులో నిల్వ ఉంచినవి ప్రజలకు అమ్ముతున్నారని తన దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై చర్యలు తప్పవని అన్నారు. స్వీట్స్, బేకరీ ఐటమ్స్ ప్రతి పదార్థంపై తయారు చేసిన తేదీ, ఎక్స్పైరీ తేదీ కచ్చితంగా షాపు యజమానులు ప్రదర్శించాలన్నారు. తరచూ షాపులు తనిఖీలు చేయడం జరుగుతుందని, ఎఫ్.ఎస్.ఏ.ఐ లైసెన్సులు కలిగి ఉండాలని అలా లేని వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఈ తనిఖీలు సందర్భంలో జిల్లా ఆహార భద్రత తనిఖీ అధికారి ఏ.ఎస్.ఆర్ రెడ్డి, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఎం.శ్రీనివాస్ ఉన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి మృతి

అక్షర విజేత డి హిరేహాల్



డి హిరేహాల్ మండలం మండల పరిధిలోని మడినే హళ్లి గ్రామానికి చెందిన బొగ్గుల లింగప్ప ఉరి వేసుకుని మృతి చెందినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలియజేశారు. వివరాలు ఇలా మడినే హళ్లి గ్రామానికి చెందిన అతనికి ముగ్గురు పిల్లలు కలరని వేరుగా ఉంటున్నారని. కర్ణాటక రాష్ట్రం రాజపూర్ లో ఉంటారని మృతిని తల్లిదండ్రులు తన చిన్న కూతురు వద్ద ఉంటారని ఒంటరిగా నివసిస్తున్నాడు ఇంట్లో ఉన్న ఉరి వేసుకొని గమనించిన గ్రామ ప్రజలు కిందకు దించే సమయానికి గ్రామ ప్రజలు తెలియజేశారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలియజేశారు.

# రోడ్డు నిబంధనలు ప్రతి వాహనదారుడు పాటించాలి

## -రాయదుర్గం అర్బన్ సీఐ జయ నాయక్

అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి



రాయదుర్గం పట్టణంలోని రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని రాయదుర్గం సీఐ జయానాయక్ విలేఖరుల సమావేశంలో తెలిపారు. మంగళవారం రాయదుర్గం పట్టణంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు వాహనాలకు సంబంధించిన రికార్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు. అధిక లోడుతో వాహనాలను నడపకూడదన్నారు. అతివేగంగా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మట్ తప్పనిసరిగా వాడాలన్నారు.

# ఎంపీపీ పదవీకాలం మూడేళ్లు పాలన పై అభినందన కార్యక్రమం

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో. ఎంపీపీ. ఎంపీటీసీ ల పదవీకాలం మూడేళ్లు పూర్తి అయిన సందర్భంగా కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో. ఎంపీపీ దుర్గారావును ఘనంగా సత్కరించారు. సందర్భంగా ఎంపీపీ కేవీకే దుర్గారావు కేక్ కట్ చేసి వైసిపి, నాయకులకు, సర్పంచులకు, టీచర్కు ఎంపీటీసీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె వీర కుమారి, జడ్పీటీసీ పీ స్వర్ణలత. వైసిపి మహిళా నాయకురాలు ఆచంట అనసూయ, మాజీ ఆయిల్ ఫామ్ డైరెక్టర్ నరహర శెట్టి రాజేంద్ర బాబు , వైసిపి నాయకులు వైసిపి పట్టణ అధ్యక్షుడు దుగ్గిన గంగాధర్ రావు,పి. రాంగోపాల్, సర్పంచులు దోనెల్లి జానకిరామ్, బొంత భరత్ బాబు, వైసిపి మహిళా అధ్యక్షురాలు కడలి హైమావతి, ఎంపీటీసీలు. పి. రామలక్ష్మి, కే శిరోమణి, సత్తి గంగా జగదీశ్వర్ రెడ్డి, కాళ్ళ వెంకటరత్నం, ఆచంట సురేష్, మాజీ ఎంపీటీసీ కడిమి రాజు, వెలగా శ్రీనివాసరావు, తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దేవరపల్లి మండలాన్ని 7.14. కోట్లతో అభివృద్ధి చేశా

# ఎంపీపీ కేవీకే దుర్గారావు

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి మండల పరిషత్ అధ్యక్షుడు కేవీకే దుర్గారావు మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా. వైసిపి మండలం నాయకులు ఆధ్వర్యంలో ఎంపీపీ కేవీకే దుర్గారావును అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కేవీకే దుర్గారావు మాట్లాడుతూ దేవరపల్లి మండలంలో మండల పరిషత్ విధుల నుండి సుమారుగా 7.14 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని తెలిపారు. మండలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణాలు, ప్రహరీలు. డ్రైనేజీలు, ప్రజలకు త్రాగునీరు అందించేందుకు బోర్లు, మంచినీటి వాటర్ ట్యాంకులు నిర్మించామన్నారు. గత ప్రభుత్వంలో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను పూర్తి చేసామన్నారు. రైతులకు పంటపొలాలకు వెళ్లే పుంత రోడ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. రానున్న రెండు సంవత్సరాల కాలంలో మండలాన్ని మండల పరిషత్ నిధులు ద్వారా మరింత అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధిలో సహకరించిన, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, వైసీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.




## రాములోరి రథానికి నిప్పు అంటించిన దుండగులు..

## రంగంలోకి ప్రత్యేక బృందాలు మాట్లాడుతున్న కల్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజవర్గం కనేకల్ మండలంలోని హనకనహాల్ గ్రామంలో రామాలయం రథానికి గుర్తు తెలియని దుండగులు నిప్పు అంటిచ్చారు అని గ్రామస్తులు తెలిపారు. గమనించిన స్థానికులు వెంటనే మంటలను ఆర్పివేశారు. అప్పటికే రాములోరి రథం సగానికిపైగా కాలిపోయింది. ప్రజలు తెలిపారు ఈ ఘటన సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత ఈ సంఘటన. జరిగింది అన్నారు కల్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ఘటన స్థలంకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. నిందితులను పట్టుకునేందుకు నాలుగు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయితే, రథం కాలిపోయిన ప్రాంతంలో దుండగులకు సంబంధించిన విలువైన సమాచారాన్ని పోలీసులు సేకరించినట్లు తెలుస్తోంది. ఘటన స్థలంలో లభ్యమైన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని నేరస్తులను పట్టుకొనేందుకు పోలీసులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.





# ఇది మంచి ప్రభుత్వం కార్య క్రమాలులో జనహోరు......

# శాసన సభ్యురాలు దివ్య.

**అక్షర విజేత కోటనందూరు.** ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జనహోరును తలపించింది.మున్సిపల్ కమీషనర్ వెంకట్రావు అధ్యక్షత జరిగిన ఇది మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యనమల దివ్య హాజరైయ్యారు.ఇందులో భాగంగా ఉప్పల్ గూడెం వచ్చిన ఎమ్మెల్యే యనమల దివ్య ప్రజలు ఘన స్వాగతం పలికారు.అనంతరం రక్షిత మంచినీటి పథకాన్ని ఆమె ప్రారంభించారు.ఇంటింటికి వెళ్ళిన ఎమ్మెల్యే ఎన్డీయే ప్రభుత్వం వందరోజుల పాలనలో అమలు చేసిన పథకాలను వివరించారు అనంతరం మాజీ కౌన్సిలర్ సిద్ధాంతపు సత్తిబాబు ఆధ్వర్యంలో రామకృష్ణ కాలనీలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక కార్యక్రమాన్నికి సీనియర్ నేత యనమల రాజేష్, మాజీ చైర్మెన్లు ఇనుగంటి సత్యనారాయణ కుసుమంచి శోభారాణి సత్యనారాయణ లతో కలిసి హాజరైన యనమల దివ్య..ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ప్రభుత్వం వంద రోజుల్లో వంద కార్యక్రమాలు చేపట్టిందని, సూపర్ సిక్స్ పథకాలన్నింటిని అమలు పరుస్తామని చూపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు ఎస్ఎల్ రాజు, మోత్కూరి వెంకటేష్, చింతంనీడి అబ్బాయి, మల్ల గణేష్,పరవాడ తాతబాబు రామచంద్రరాజు, దంతులూరి శ్రీనివాసరాజు, బోడపాటి అప్పారావు, లంక సునీల్, చోడిశెట్టి గణేష్, అద్దేపల్లి బాలాజీ, జనసేన శివ, రాపేటి పద్మ, పూడి కృష్ణ వేణి, సాయి లక్ష్మి, అప్పల నరస,, గడ్డమూరి శివ, కర్రి శివ, తోలెం ప్రసాద్, కడియం శ్రీను, నీరుకొండ వెంకటేష్, పదిలం రాజు, సానపల్లి రవణమ్మ, కంకిపాడు శివ, నెల్లిపూడి రాజబాబు, చెల్లయమ్మ,,శెట్టి గణేష్, గడ్డం గణేష్ తదితరులు పాల్గొన్నారు





## సేంద్రియ వ్యవసాయంపై దృష్టి పెట్టాలి అనంతపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు





**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం అనంతపల్లి లో పొలం పిలుస్తుంది కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, మాజీ ఎంపీపీ జమ్ముల సతీష్,అధికారులు, ప్రజాప్రతినిధుల అనంతరం సేంద్రియ ఎరువుల ద్వారా తయ్యారయ్యే పలు రకాల వాటిని ఆయన పరిశీలించారు...ఆ తరువాత అధికారులను వాటి యొక్క పని తీరు ను అడిగి తెలుసుకున్నారురాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకం పొలం పిలిస్తుంది అనే కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతో ఉపయోగం అని ఎమ్మెల్యే వెంకటరాజు తెలిపారుఅధికారులు ప్రజలకి ఎప్పుడు ఏ కష్టమోచ్చిన నేను ఉన్నాను అంటూ సభ లో పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ శాఖ ఏవో. కమల్ మరియు అధికారులు, త్రీ ఎఫ్ ఆయిల్ ఫామ్ సంస్థ ప్రతినిధులు, మార్కెట్ యాడ్ అధికారి కొండలరావు, సిబ్బంది, వైద్య సిబ్బంది సంధ్య, గౌతమీ, దీప్తి పలు సిబ్బంది, రెవిన్యూ అధికారులు శ్రీనివాస్, రామారావు, నాయకులు టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు గురుమిల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు పిసిని శ్రీనివాస్, వలిరెడ్డి సతీష్ కుమార్, గెడ్డపు సత్యనారాయణ, బీజేపీ నియోజకవర్గ నాయకులు శెట్టిపల్లి శివ నాగరాజు, గన్నామని మధు మోహన్,మద్దిపాటి నరసింహారావు,జనసేన నాయకులు ఉన్నమట్ల రమేష్,సూర్నిడి కిషోర్ పలువురు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా.మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ గూడూరి శ్రీనివాస్

# తదితర వైసిపి నాయకులు

**అక్షర విజేత, దేవరపల్లి**
మాజీ శాసనసభ్యులు తలారి వెంకట్రావు పుట్టినరోజు వేడుకలు మంగళవారం కొవ్వూరులో అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి. వైఎస్ఆర్సిపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై పుష్ప గుచ్ఛం, జ్ఞాపిక ఇచ్చి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ సంస్థాగత పటిష్టతకు కృషి చేసి అభిమానాన్ని తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.కొవ్వూరులో కొవ్వూరు నియోజకవర్గంవైఎస్ఆర్సిపి నూతన కార్యాలయాన్ని, వివిధ విభాగాలను మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్న కుమారి, వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ శ్రీలేఖ, మాజీ ఎమ్మెల్సీ శివరామకృష్ణ ప్రారంభించారు. అంతకుముందు తలారి పుట్టినరోజును పెద్ద ఎత్తున తరలివచ్చిన అభిమానులు, ప్రజా ప్రతినిధులు నాయకులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్ లు, ఎంపీపీలు, కౌన్సిలర్లు కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.





## రామాలయం రథానికి నిప్పు

# సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు



**అక్షర విజేత అనంతపురం ప్రతినిధి**

అనంతపురం కనేకల్ మండలంలోని హనకనహాల్‌లో కొందరు దుండగులు రామాలయ రథానికి నిప్పు అంటించారు. గమనించిన స్థానికులు మంటలు ఆర్పారు. రాష్ట్రంలో లడ్డూ వివాదం నడుస్తున్న వేళ ఈ ఘటన జరగడం రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది.అనంతపురం జిల్లా కనేకల్ మండలంలోని దారుణం వెలుగు చూసింది. రామాలయ రథానికి కొందరు గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టారు. దట్టమైన పొగ అలుముకోవడంతో గమనించిన స్థానికులు వెంటనే మంటలను ఆర్పివేశారు. మంటల్లో సగానికిపైగా రథం కాలిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించారు. కీలక అంశాలను సేకరించారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు. నిందితులను పట్టుకునేందుకు నాలుగు బృందాలుగా గాలిస్తున్నారు. హనకనహాల్‌లో గ్రామంలో ఈ ఘటన జరిగింది. ఇప్పటికే లడ్డూ వివాదంతో రాజకీయ ప్రకంపనలు నెలకొన్న వేళ ఈ సంఘటన జరగడం మరో వివాదానికి దారి తీసింది.రణరంగంగా లడ్డూ వివాదం.ఏపీ రాజకీయాల్లో తిరుమల లడ్డూ వివాదం రోజురోజుకు తారాస్థాయికి చేరుకుంటోంది. ఈ వివాదంపై ప్రభుత్వం, వైసీపీ నడుమ యుద్ధ వాతావరణం తార స్థాయికి చేరుకుంది. ఇది కూటమి హయాంలో తిరుపతి లడ్డూ అపవిత్రం అయిందని వైసీపీ.. లేదు జగన్ హయాంలోనే లడ్డూ కల్తీ అయిందని కూటమి నేతలు ఒకరిపై ఒకరు మాటలు రువ్వుకుంటున్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా.ఇచ్చిన హామీలను పక్కదోవ పట్టించేందుకు సీఎం చంద్రబాబు డైవెర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని వైసీపీ చీఫ్, మాజీ సీఎం జగన్ విమర్శలు దాడి చేశారు. ఈ వివాదంపై సీబీఐ విచారణ జరపాలంటూ ప్రధాని మోదీకి లేఖ రాశారు.చంద్రబాబు ఆగ్రహంతిరుమల లడ్డూ వివాదం జగన్ పై విమర్శల దాడికి దిగారు సీఎం చంద్రబాబు. వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి దేవుడిని దర్శించుకోవచ్చని అన్నారు. అయితే ఆయనకు వేంకటేశ్వర స్వామిపై నమ్మకం ఉందా లేదా అనేది ముఖ్యం అని.నమ్మకం ఉంటే అన్యమతస్థులు సాంప్రదాయం ప్రకారం డిక్లరేషన్ ఇవ్వాలని చెప్పారు. డిక్లరేషన్ ఇవ్వాల్సిన బాధ్యత నీకు లేదా. అన్నారు ఆ సాంప్రదాయాన్ని గౌరవించకపోతే నువ్వు తిరుమల ఎందుకు వెళ్లాలి నీకు అధికారం ఇచ్చింది ముఖ్యమంత్రిగా కానీ సాంప్రదాయాలకు విరుద్ధంగా పని చేయమని కాదు. అది అడిగితే బూతులు తిట్టారు అని మండిపడ్డారు.ఆంజనేయస్వామికి చెయ్యి నరికేస్తే ఏమైంది బొమ్మే కదా వైసీపీ వాళ్ళు అన్నారని గుర్తు చేశారు. హనుమంతుడు బొమ్మ వెంకటేశ్వరస్వామి బొమ్మా రాములవారి తల తీసేస్తే ఏముంది ఇంకో విగ్రహం పెట్టుకోవచ్చు కదా అన్నారని అన్నారు. రథం కాలిపోతే. ఏముందీ తేనెటీగలు వచ్చాయి అన్నారని ఫైర్ అయ్యారు.

## శ్రీశైల దేవస్థానంలో బదిలీపై వెళ్తున్న వారికి

# వీడ్కోలు సమావేశం





**అక్షరవిజేత,శ్రీశైలం :**

శ్రీశైల దేవస్థానంలో పలువురు ఉద్యోగులు ఇతర దేవస్థానాలకు బదిలీ అవ్వడం జరిగింది.ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ విభాగపు డ్రాఫ్టుమెన్ మొదలైన క్యాడర్లలోని మొత్తం 21 మంది ఉద్యోగులు బదిలీ అయ్యారు.పరిపాలన భవనంలో మంగళవారం బదిలీపై వెళ్తున్న సిబ్బందికి వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు మాట్లాడుతూ బదిలీ అయిన సిబ్బంది అందరూ భక్తుల సౌకర్యాల కల్పనలోను, దేవస్థానము అభివృద్ధిపరంగా, పాలనాపరంగా ఎంతో సమర్ధవంతముగా విధులు నిర్వహించారన్నారు. అందరు ఉద్యోగుల సహకారం వల్లనే దేవస్థానం. అభివృద్ధికి వీలు కలుగుతుందన్నారు.అనంతరం బదిలీ అయిన సిబ్బందికి శ్రీస్వామివార్ల శేషవస్త్రం, ప్రసాదము అందజేయబడ్డాయి.ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు,డిప్యూటి కార్యనిర్వహణాధికారిణి రమణమ్మ, పలు విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ సేవా పథక దినోత్సవం.

# కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు








**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం మండలంలోని స్థానిక డిగ్రీ కళాశాలలో మంగళవారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ సేవా పథక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు కాల్వ శ్రీని వాసులు ఎన్సిసి క్యాడేట్లు అతిథి ఆహ్వాన డ్రిల్ విన్యాసాలతో సభా వేదిక వద్దకు తీసుకువచ్చారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్ డా ఆర్ రఘురామమూర్తి ప్రసంగిస్తూ, ఎన్ .ఎస్.ఎస్ వాలంటీర్లు కళాశాలలోనూ దత్తత గ్రామాల్లోను, పట్టణంలోను వివిధ సేవా కార్యక్రమాల్లో చాలా ఉత్సాహంగా జరిగిందన్నారు కొత్తగా వచ్చిన ఎన్సిసి జట్టు మరియు ఎన్ ఎస్ ఎస్ మూడు జట్లు ఈ నాలుగు జట్లు కళాశాల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని దీనికి ఎంతో గర్వపడుతున్నామన్నారు. ముఖ్య అతిథి శ్రీ కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో స్ఫూర్తి వంతమైన కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ ఒకటని సామాజిక భావన మొలకెత్తే కార్యక్రమిదనీ గ్రామం బంధువులు మీకు తెలిసిన గ్రామాల్లో సామాజిక అలవాట్లు మనషుల నడవడిక కొత్త విషయాలు తెలుసుకునే అవకాశం తెలుస్తుందని మంచి సమాజ నిర్మాణంలో మేము కూడా భాగస్వాములు కావాలనే భావన కలుగుతుందని, తెలిపారు ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో మీకు టీం వర్క్ ఎలా పని చేస్తుందో తెలుస్తుందనీ, అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో అమాయక ప్రజలు ఉంటారని వారికి పరిశుభ్రత గురించి చైతన్యవంతం చేసే అవకాశం మీదనీ, పనిచేసేది ఒక ఎత్త యితే స్నేహపూర్వకంగా ప్రధానంగా సమాజంలో ఎలా మెలగాలో తెలుస్తుందని.. అందరూ కలిస్తే ఏదైనా సాధించవచ్చుననే భావన కలుగుతుందని తెలియజేశారు. గ్రామాలు ప్లాస్టిక్ మయమవుతున్న సందర్భంలో అమ్మలాంటి గోవుకు కూడా ప్లాస్టిక్ వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్లాస్టిక్ రహిత గ్రామాలు తయారుచేసే జాతీయ పథకంలో మీరంతా భాగస్వాములు అయినందుకు ప్రత్యేకించి అమ్మాయిల టీం కూడా ఉన్నందుకు రాయదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్యేగా తాను గర్వ పడుతున్నానన్నారు. సామాజిక సేవలో ఎన్ఎస్ఎస్ ద్వారా సేవాభావంతో పనిచేసే జీవితాల్లో మంచిగా రాణించాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి నారాయణ మాట్లాడుతూ గత సంవత్సరము కళాశాల ఎన్ఎస్ఎస్ ద్వారా జాతీయ స్థాయికి వాలంటీర్లను పంపిన విశేషాలను, దత్తత గ్రామాల్లో వాలంటీర్లు చేసిన సేవలను గూర్చి కరతాళలధ్వనుల అభినందనల మధ్య సభకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు ఎన్సిసి సి.టి.ఓ కిరణ్ నక్కల, ప్రోగ్రామ్ ఆఫీసర్లు జి కోదండరాములు దొడ్డ నాగప్ప డి నారాయణ అధ్యాపకులు డా" లక్ష్మీనారాయణ ,బాబు గురుమూర్తి , విజయకుమార్ , బాల నరసింహులు ,పరిషా, పాలరాజు, వెంకటేష్ ,గోవర్ధన్ ప్రశాంత, షరీఫ్ ,చంద్రశేఖర్ నాగమణి, లలిత కు మారి, వనిత తదితరులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు .ఎన్సిసి క్యాడేట్లు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష నెరవేరింది

# - బొబ్బర రాజు

**అక్షర విజేత / బుట్టాయిగూడెం .**

పోలవరం నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష ఇన్ని రోజులకు నెరవేరిందని కొయ్యలగూడెం తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొబ్బర చిన రాజు అన్నారు. ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా నేనున్నానని ముందుగా స్పందించే వ్యక్తి బొరగ%శీ% శ్రీనివాస్ అని , కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా తన వంతు సహాయం అందించి ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునే మంచి మనసున్న మనిషి శ్రీనివాస్ అని కొనియాడారు . పొత్తు ధర్మం పాటించి ఎమ్మెల్యే సీటును సైతం వదులుకున్నారని పేర్కొన్నారు . ఇలాంటి నిబద్ధతగల నాయకుడు తెలుగుదేశం పార్టీలో ఉండడం మాకు గర్వకారణం అని వ్యాఖ్యానించారు .అతనికి పార్టీ సముచిత స్థానాన్ని ఇచ్చి గౌరవించిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ ట్రైబ్స్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా శ్రీనివాస్ ను నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు మంత్రివర్యులు లోకేష్ కు ధన్యవాదాలు తెలియజేశారు.





## కొవ్వూరు మండలంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

# పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**అక్షర విజేత,, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు మండలం వేములూరు గ్రామంలో మంగళవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు. పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్డీఏ పాలన లో వంద రోజులు. ప్రజలకు అందించిన సంక్షేమ, అభివృద్ధి ఇంటింటికి వెళ్లి పథకాలను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సన్మానం

అక్షర విజేత బనగానపల్లి

బనగానపల్లె మండలంలోని ఎంపీపీ స్కూల్ తెలుగు పేట నందు ప్రధానోపాధ్యాయునిగా పనిచేయుచున్న ఎన్ ప్రతాప్ కు మంగళవారం నాడు ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి పెద్ద మునేయ మాదిగ ఎర్రన్న మాదిగ నారాయణ మాదిగ వారి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా బనగానపల్లె ఎస్సై దుగ్గి రెడ్డి పాల్గొని పూలమాలతో శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని , ఈ వృత్తి అందరి భవిష్యత్తులను తీర్చిదిద్దే పవిత్రమైన కార్యక్రమం. ఇటువంటి సన్మాన కార్యక్రమాలకు నన్ను ఆహ్వానించినందుకు ఎమ్మార్పీఎస్ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా నా చిన్ననాటి జీవితంలోని సంఘటనలు గుర్తుకొస్తున్నాయని తెలిపారు. పిల్లలలోని అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని నింపే ఆదర్శమూర్తులు గురువులు అని తెలిపారు. అధ్యక్షులు ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు మూలింటి పెద్ద మునయ్య మాదిగ మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రతాప్ మొదటి నుండి వివిధ ఉద్యమాలలో ,సేవా కార్యక్రమంలో పాల్గొని తమ వంతు సహాయ సహకారాలు అందించే వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు



కార్యకర్తలు సిపిఐ నాయకులు సుబ్బారెడ్డి ,యాదవ సంఘం నాయకులు రంగస్వామి బలిజ సంఘం నాయకులు రాము, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కత్తి ఓబులేసు ఔకు మండల అధ్యక్షులు మద్దిలేటి మాదిగ , కొలిమిగుండ్ల నాగేశ్వరరావు మాదిగ, పై ఇంటి రామకృష్ణమాదిగ ,పసుపుల నాగన్న , పసుపుల వెంకటరాముడు, యాగంటిపల్లె నాగమద్దిలేటి ,పిచ్చి మద్దిలేటి, జెట్టి మద్దిలేటి, పలుకూరు బాలసుబ్బి, యాగంటి పల్లె శ్రీను ,జి రాజశేఖర్, నందవరం వెంకటరాముడు ,ఎనకండ్ల తాటికాయల తిరుపేలు ,అంబాపురం గోపాలు, క్రిష్ణగిరి ఈశ్వరయ్య మొదలగువారు పాల్గొన్నారు.

# కోటనందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం.....





అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా, కోటనందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమైనవి. ప్రధానోపాధ్యాయుడు ఎన్ వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ క్రీడా పోటీలలో ఫిజికల్ డైరెక్టర్ ఎన్ జాన్ విక్టర్ క్రీడా పోటీలు నడిపించారు. స్కూల్ అసిస్టెంట్ కే నాగభూషణం మాష్టారు హెూస్ట్ గా వ్యవహరించారు. ఎస్ఎంసి చైర్మన్ చందక శ్రీను ఈ క్రీడా పోటీలకు అన్ని రకాలుగా వసతి, భోజనం ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు, ఫిజికల్ డైరెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో జరిగే ఈ క్రీడా పోటీలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్నవనీ, మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు నియోజకవర్గ స్థాయిలోనూ, ఇక్కడ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జిల్లా స్థాయిలోనూ ఆడతారని తెలియజేశారు. ఈ క్రీడా పోటీలకు మండలంలో ఉన్న కోటనందూరు, బొద్దవరం, పి కొట్టాం,అల్లిపూడి గ్రామాలలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, కేజీబీవీ, సాయి స్కూల్, సరస్వతి స్కూల్ నుండి విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్నారనీ తెలియజేశారు. ఈ



క్రీడా పోటీల్లో కబాడీ, ఖోఖో,వాలీబాల్, షటిల్ బ్యాట్మెంటన్, చదరంగం, యోగా, అథ్లెటిక్స్ జరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి వచ్చిన పిఈటి టీచర్లు, సరస్వతి విద్యానికేతన్ కరస్పాండెంట్ బంటుపల్లి అచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డులో కల్తీ నెయ్యి వాడకంపై భీమవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు...

## చెరుకూరి రామకృష్ణ చౌదరి...

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైవి సుబ్బారెడ్డి

## భూమన కరుణాకర్ రెడ్డి జేఈవో ధర్మారెడ్డి వెంటనే అదుపులోకి తీసుకోవాలి...

అక్షరవిజేత,భీమవరం:

భీమవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో తిరుమల తిరుపతి ప్రసాదం లో విషారమైన నెయ్యిని కల్తీ చేసిన వారి పై సీఐ కాళీ చరణ్ కి ఎస్సై రెహమాన్ కి భీమవరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నందమూరి యువసేన జిల్లా అధ్యక్షుడు చెరుకూరి. రామకృష్ణ చౌదరి ఫిర్యాదు చేసినారు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పైన టీటీడీ మాజీ చైర్మన్లు వైవి సుబ్బారెడ్డి భూమన కరుణాకర్ రెడ్డి జేఈవో ధర్మారెడ్డి పైన క్రిమినల్ చర్యలు తీసుకుని వారిని అరెస్టు చేయాలని హిందువుల మనోభావాలు కాపాడాలని ఫిర్యాదు లో పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్దిరాజు పాలెం సోమరాజు, వీరవల్లి.భార్గవ్ నాగబాబు,గౌరీ నాయుడు, వలవల. గోపి, లాయర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు





## నేడు గోపాలపురం మండలంలో ఎమ్మెల్యే మద్దిపాటి పర్యటన

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలు



అక్షర విజేత, దేవరపల్లి తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం గోపాలపురం మండలంలో బుధవారం గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పర్యటిస్తారని ఎమ్మెల్యే కార్యాలదయం సిబ్బంది తెలిపారు.

గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజులి గోపాలపురం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు కార్యక్రమంలో పాల్గొంటారు.. మండలంలోని జగన్నాథపురం, సంజీవపురం, నందిగూడెం, గుడ్డిగూడెం, కొవ్వూరు పాడు కరకపాడు, హుకుంపేట, రాంపాలెం, రాజంపాలెం, దొండపూడి గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారని. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అందరూ తప్పక హాజరు కావలసిందిగా ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది కోరారు.

## భీమవరంలో సంబరాలు చేపట్టిన మెగా ప్యాన్స్... మెగాస్టార్ చిరంజీవికి గిన్నిస్ బుక్ రికార్డు.

అక్షరవిజేత,భీమవరం :

156చిత్రాల్లో, 537 పాటలు, 24 వేల స్టెప్పులతో అలరించిన పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పేరు గిన్నిస్ వరల్డ్ రికార్డులో నమోదు కావడం చిరంజీవి అభిమానులకు ఎనలేని సంతోషాన్ని కలిగిస్తుందని రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు ఉండపల్లి రమేష్ నాయుడు అన్నారు. భీమవరం ఉండపల్లి కాంప్లెక్స్ లో మెగా ప్యాన్స్ ఆధ్వర్యంలో సంబరా లను నిర్వహించి స్వీట్స్ పంపిణీ చేశారు. రమేష్ నాయుడు మాట్లాడుతూ సినీ ప్రపంచంలో రికార్డులు విజయాలు చిరంజీవికి కొత్త కాదని, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లిఖితం కావడం ఎంతో ప్రత్యేకమని అన్నారు. మెగాస్టార్ చిరంజీవి కీర్తి కిరీటంలో మరో అరుదైన గౌరవం ఆయన సొంతమైందని, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చిరంజీవి స్థానం దక్కించుకున్నారని అన్నారు. మెగా ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షుడు చల్లా రాము మాట్లాడుతూ 537 పాటల్లో 24 వేల డాన్స్ స్టెప్పులతో ఎవరికీ సాధ్యం కానీ రీతిలో ప్రేక్షకులను అలరించినందుకు ఆయనను ఈ అవార్డ్ అందించడం మాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. తోట శేషు, కొప్పర్తి కోటి, మదాసు బాబీ, మదాసు సాయి, పోకల కిషోర్, గుద్దటి త్రిమూర్తులు, యడ్లపల్లి రాంబాబు, కే .శివప్రసాద్, కోటిపల్లి చరణ్ తదితరులు పాల్గొన్నారు.ద



## మీకు తెలుసా ..? అనే కార్యక్రమం ద్వారా యువతకు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన :-

అక్షర విజేత రావిపాడు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆ దేశాలు మేరకు గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారం తో ( దిశ ) చైల్డ్ ఫండ్ ఇండియా –లింక్ వర్కర్ స్కీమ్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మీకు తెలుసా ఇంటెన్సిఫైడ్ ఐ ఈ సి క్యాంపెయిన్ అనే కార్యక్రమం ద్వారా ఈ రోజు పెద్దనందిపాడు మండలం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళశాల మరియు రావిపాడు గ్రామం నందు మీకు తెలుసా ? అనే కార్యక్రమం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై జోనల్ సూపర్వైజర్ బి నాగేశ్వరరావు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని ఇది కేవలం సురక్షితం కానీ లైంగిక సంబంధాలు వలన కలుషితమైన సూదులు సిరంజీ వలన కలుషితమైన రక్తమార్పిడి వలన మరియు హెచ్ఐవితో ఉన్నటువంటి తల్లి నుండి పుట్టబోయో బిడ్డకు వస్తుందని ప్రతి ఒక్కరు హెచ్ఐవి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎయిడ్స్ రహిత సమాజాభివృద్ధికి తోడ్పడాలని యువతకు తెలియజేశారుఅలాంటి వారి పట్ల ప్రేమ ఆప్యాయత కలిగి ఉండాలని వారికి మనోధైర్యం కలిగించాలని అదే విధంగా నివారణలో భాగంగా ప్రతి ఒక్కరూ ఏ బి సి వ్యూహం అనుసరించాలని సూచించారు హెచ్ఐవి ఎయిడ్స్ పై ఏమైనా సందేహాలు సలహాలు కొరకు 1097 టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించవలసినదిగా తెలియజేశారు ఈ కార్యక్రమ కళశాల ప్రిన్సిపల్ జి వీరా రాఘవయ్య మరియు సిబ్బంది అందే గోపి కృష్ణ, రావిపాడు ఎ యన్ మ్ బి సు బ్బరవమ్మ సి హెచ్ ఓ ఎ దివ్య కుమారి కె అనిత సియల్ యు షేక్ మమున్ని జాన్ సైదా ఎయిడ్స్ పై కరపత్రాలు



# కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి అందరూ కృషి చేయాలి...

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

## పాతపాటి హరికుమార్ రాజు ఉండి నియోజకవర్గం పర్యటన...

**అక్షరవిజేత,ఉండీ:**
కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించబడిన పాతపాటి హరి కుమార్ రాజు పశ్చిమ గోదావరి జిల్లా నియోజక వర్గాల వారీగా పర్యటనలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా ఉండీ నియోజకవర్గం కాళ్ల మండలం కాళ్లకూరు గ్రామం రావటం జరిగింది. అనంతరం ఉండి నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎంపీపీ గోపాలకృష్ణం రాజు కలవడం జరిగింది. మరియు కార్యకర్తల సమా వేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు పాతపాటి హరికుమార్ రాజుకు ఉండి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గోపాలకృష్ణం రాజు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హరికుమార్ రాజు మాట్లాడుతూ నియోజవర్గ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడానికి అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ గోపాలకృష్ణంరాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కేంద్రంలో మరియు రాష్ట్రంలో అధికారం చేపట్టబోయేది కాంగ్రెస్ పార్టీ



రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చూడాలన్నది ప్రజలందరి కోరిక రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడానికి నిరంతరం నియోజకవర్గ సమస్యలపై ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారం గురించి కృషి చేస్తానని ఆయన తెలియ జేశారు. కార్యక్రమంలో సోము నాగ కేశవ్ బాబు కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సోడ దాసి గంగయ్య,కె.రాజేష్ కుమార్ ,గంజాల.సుబ్రహ్మణ్యం, కొల్లి సత్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ పాలకవర్గం పదవి కాలం మూడేళ్లు పూర్తి

## ఎంపీపీని సత్కరించిన వైసీపీ నాయకులు

**అక్షర విజేత, దేవరపల్లి**
గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి మండల పరిషత్ పాలక వర్గం మూడు సంవత్సరములు పదవి కాలము పూర్తి సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు కెవికె. దుర్గారావు అధ్యక్షతన. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ కేవీకే దుర్గారావు మాట్లాడుతూ.. ఈ మూడు సంవత్సరముల కాల వ్యవధిలో వివిధ రకాల అభివృద్ధి పనులకు 7 కోట్ల 14 లక్షల రూపాయలు నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టామని ఎంపీపీ కే వి కే దుర్గారావు అన్నారు. ఈ అభివృద్ధి పనులలో ముఖ్యముగా సిసి రోడ్స్ ,డ్రెయిన్స్ ,డ్రింకింగ్ వాటర్ ,బోర్వెల్స్ మరియు మోటార్స్ ,రైతులకు పుంత రోడ్లు కాంపౌండ్ వాల్స్ ,కమ్యూనిటీ హాల్స్ ,అంగన్వాడి బిల్డింగ్ రిపేర్ స్కూల్ బిల్డింగ్ రిపేర్ ఇతరత్రా అభివృద్ధి పనులు మండలములో చేయడం జరిగినదని ఎంపీపీ కేవీకే దుర్గారావు



తెలిపారు. ఈ కార్యక్రమములో పాలక వర్గం సభ్యులు ,సర్పంచులు , ఇతర నాయకులు మరియు మండల పరిషత్ సిబ్బంది ఈ కార్యక్రమములో పాల్గొని మండల అధ్యక్షులు వారిని పూల మాలలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# ప్రభుత్వ సంకల్పానికి దాతల సహకారం ఎప్పటికీ మరిచిపోలేం: ప్రత్తిపాటి





**అక్షర విజేత మానుకొండరిపాలెం**
విజయవాడ వరద బాధితులను అన్నివిధాల ఆదుకోవాలి, సాధారణ జీవితాలు అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి దాతలు అందిస్తున్న సహకారం ఎప్పటికీ మరిచిపోలేమన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. వరద బాధితులకి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే నిర్దేశించిన మొత్తం కంటే అదనంగా సాయం చేస్తున్నారన్న ఆయన అందుకు దాతలు కూడా తలో చేయి వేస్తుండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విజయవాడ వరద బాధితులకు అండగా నిలుస్తూ మానుకొండవారిపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు, అశోక కాఫీ అధినేత మున్నలూరి కుమారస్వామి రూ.లక్ష చొప్పున విరాళాలు అందించారు. చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును కలిసి విరాళాలకు సంబంధించిన చెక్కుల్ని అందించారు. ఈ మేరకు వరద బాధితుల సహాయార్థం వచ్చిన రూ.2 లక్షల చెక్కులను ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపుతున్నట్లు మంగళవారం ప్రత్తిపాటి తెలిపారు. వరద బాధితులను ఆదుకునేందుకు పెద్దఎత్తున దాతలు ముందుకొస్తూనే ఉన్నారని అన్నారు. బాధితుల కష్టాలను చూసిన తర్వాత చలించిపోయి ఎంతోమంది సహృదయులు తమ ఆపన్న హస్తాలు అందిస్తున్నారన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ -ఏపీఐఐసీ

## చైర్మన్ గా నియమితులైన మంతెన రామరాజు...

**తెలుగుదేశం పార్టీఉండి మాజీ శాసనసభ్యులు మంతెన రామరాజు...**
**అక్షరవిజేత,ఉండీ :**
రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన నామినేటెడ్ పదవులలో పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఉండి మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజునుఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ -ఏపీఐఐసీ చైర్మన్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత సార్వత్రిక ఎన్నికలలో ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ త్యాగం చేసిన మంతెన రామరాజుకు తగిన ప్రతిఫలంగా నామినేటెడ్ పోస్టు వరించిందని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# కొవ్వూరు మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

## పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు




**అక్షర విజేత, దేవరపల్లి** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు మండలం వేములూరు గ్రామం నందు పొలం పిలుస్తుందని కార్యక్రమాన్ని కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ. రాబోయే రోజులలో వ్యవసాయ పనులకు కూలీల కొరత ఎక్కువగా ఉన్నందువల్ల స్ప్రేయింగ్ చేయుటకు కావలసిన కూలీలు దొరకకపోవడం వల్ల వ్యవసాయం చేయడమనేది కష్టతరంగా మారుతుందని డ్రోన్ తో మందులు పిచికారి చేయు విధానం గురించి వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంద రోజుల్లో 10 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి

## ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**అక్షర విజేత,పల్నాడు:**
పల్నాడు జిల్లా, బెల్లంకొండ మండలం, పాపాయపాలెం గ్రామంలో జరిగిన ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో, నియోజకవర్గంలో అభివృద్ధికి కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత కల్పిస్తుందని, పెదకూరపాడు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపేలా కృషి చేస్తామన్నారు.వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ,అభివృద్ధి పథకాలను వివరించడంతో పాటు భవిష్యత్తులో అమలు చేయనున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామి ప్రకారం పింఛన్ 4 వేలకు పెంపు, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల, గ్రామీణాభివృద్ధికి పంచాయతీలకు నిధులు కేటాయింపు,అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు 5కే భోజనం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు లాంటి హామీలను చంద్రబాబు అమలు చేశారు.గత ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రం అట్టడుగు స్థాయికి చేరింది.అపార అనుభవం కలిగిన చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు.నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్నామన్నారు .100 రోజుల్లో నియోజకవర్గంలోని ఒక్కో మండలానికి రెండు కోట్ల చొప్పున ఐదు మండలాలకు పది కోట్ల రూపాయల నిధులను కేటాయించామని,సూపర్ సిక్స్ అమలులో భాగంగా దీపావళి నాటికి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని సిఎం చంద్రబాబు అమలు చేయడం.రానున్న ఐదు సంవత్సరాలకు నియోజకవర్గ అభివృద్ధి పై ప్రణాళికను సిద్ధం చేసి దానిని అమలు చేస్తాం.ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు,పోలీసులు పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# సేవా కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి...

**అక్షరవిజేత,భీమవరం:**
సమ సమాజ ప్రగతి కోసం పర్యావరణ పరిరక్షణ కోసం చెట్ల నాటకం, ప్లాస్టిక్ నివారణ అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి మురళి కృష్ణంరాజు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సూచించారు. ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చెట్లు నాటడం ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిం చటం వంటి కార్యక్ర మాలను నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినే టర్ డాక్టర్ ఆర్ కృష్ణ చైతన్య, సహాయ కోఆర్డినేటర్ కే ఎన్ వి సత్యనారాయణ మాట్లా డుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఇటీవల కాలంలో మట్టి వినాయకుడిని తయారు చేయాలని సూచించడమే కాకుండా చక్కగా తయారు చేసి పర్యావరణం విషయంలో చక్కని చైతన్య వంతమైన కార్యక్రమం నిర్వహించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ బెస్ట్ వాలంటీర్లకు కళాశాల డైరెక్టర్ డాక్టర్ జగపతి రాజు ,ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణం రాజు చేతుల మీదుగా బహుమ తులు అందించారు.



## సూరపురాజుపేట గ్రామంలో పొలము పిలుస్తుంది కార్యక్రమం......

# వ్యవసాయ అధికారి చంద్రశేఖర్








**అక్షర విజేత కోటనందూరు.**
కాకినాడ జిల్లా కోటనందూరు మండలం లో సురపురాజుపేట గ్రామంలో ప్రభుత్వము ప్రతిష్ట తమ్మంగా చేపట్టేన పొలం పిలుస్తుంది కార్యక్రమము వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ పట్ల సాంకేతిక పరిజ్ఞానము గురించి తెలియజేస్తూ, అధిక దిగుబడులు రావడానికి చేపట్టవలసిన మెలికలను గురించి తెలియజేయడం జరిగింది. అనంతరం ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల మందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వరి పొలంలో ఎలుకల నిర్మూలించుటకు ఎలుకల మందు( బ్రా మోడ్రెలిన్)ను నూకులలో కలిపి రైతులకు పంపిణీ చేయడం జరిగినది. అలాగే బిళ్ళ నందూరు గ్రామంలో ఈ కార్యక్రమము జరిగినది. బ్రా మోడ్రెలిన్ మందు కలిపి విధానము లో96 శాతము నూకలు, రెండు శాతం వంటనూనె, రెండు శాతం బ్రా మోడ్రెలిన్ లా కలిపిన మిశ్రమాన్ని పొట్లలలోకి కట్టి రైతులకు పంపిణీ చేయడం జరిగినది. అలాగే మండల పశుసంవర్ధన్ శాఖ అధికారి ఎం రత్న తేజ మాట్లాడుతూ పశుసంవర్ధన శాఖ లో ఉన్న స్కీములను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, సూరిబాబు తాతబ్బాయి సత్తిబాబు సూర్యనారాయణ శ్రీరామ్మూర్తి బాపిరాజు స్వామి నాయుడు వ్యవసాయ అధికారిని ఏఈఓ శివకుమారి, వ్యవసాయ సహాయకులు వి హెచ్ ఎ ఎల్ శ్రీను, వి ఏ ఏ సిహెచ్ భవాని, పశుసంవర్ధక సహాయకులు కె లికిత, వరహాలు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అంజిబాబును కలిసిన ఎలక్ట్రికల్ డిఈ వెంకటేశ్వరరావు...

**అక్షరవిజేత,భీమవరం :**
పట్టణంలో విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని, శివారు ప్రాంతాల్లో లో ఓల్టేజ్ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అంజిబాబు అన్నారు. భీమవరం ఎలక్ట్రికల్ డిఈగా బాధ్యతలు చేపట్టిన ఎన్ వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే అంజిబాబును మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించారు. జనసేన జెడ్పీటీసీ గుండా జయప్రకాష్ పాల్గొన్నారు.



# రఘురామకృష్ణం రాజును అరెస్ట్ చేయ్యాలంటూ నిరసనకు దిగిన జేపసీ నాయకులు

**అక్షరవిజేత, మామిడి కుదురు :**
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీ చింపిన ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజును వెంటనే అరెస్టు చేయ్యాలంటూ జేఏసీ నాయకులు నిరసనకు దిగారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు నియోజకవర్గంలోని గెద్దాడ గ్రామంలో మంగళవారం ఆందోళన చేబడుతూ రఘురామకృష్ణం రాజును అరెస్ట్ చేయ్యాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం రఘురామ కృష్ణంరాజు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఉద్దేశ్యపూర్వకంగా అంబేద్కర్ ఫ్లెక్సీని చింపేసి సామాజిక వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడానికి ప్రయత్నించిన రఘురామ కృష్ణరాజు పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బత్తుల మురళీకృష్ణ, చింతా రాజబాబు, కొల్లాబత్తుల సతీష్, చింతా మధు, చింతా దుర్గాప్రసాద్, గుబ్బల నాగరాజు, ఎంపిటిసి జవ్వాది సత్తిబాబు, విప్పర్తి మహేష్, జిల్లెళ్ళ శ్రీనివాస్, బద్రీ, గూటం రాజేష్, గూటం వెంకటేష్, కుసుమ గణేష్, బొండాడ శ్రీను, మందపాటి మధు, ఇంజేటి రఘు, కాకర నరసింహం, మధుర కోటేశ్వరరావు, ఇంజేటి రాము, కొనుకు నానాజీ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రజా సంక్షేమమే ముఖ్యం - ఎన్డీఏ నాయకులు .

**అక్షర విజేత / బుట్టాయిగూడెం .**
బుట్టాయిగూడెం మండలం కేఆర్ పురం పంచాయతీ పరిధిలో గల యర్రాయి గూడెం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జె ఎస్ పి నాయకులు కూరం సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయిన సందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని , ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం అనే కరపత్రాలను అందజేశామని తెలియజేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించారని , ఈ యాక్ట్ రద్దువలన రైతులు మరియు భూస్వాములు హర్షం వ్యక్తం చేశారన్నారు. అన్నా క్యాంటీన్లను ప్రారంభించి ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తున్నారని , ప్రతి పేదవాడి ఆకలి తీర్చడానికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు పాటుపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మడకం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పింఛను ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కుతుంది అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా విడతల వారీగా కాకుండా, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైన ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సామాజిక పెన్షన్లను ఒకేసారి వెయ్యి రూపాయలకు పెంచామన్నారు. మెగా డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగ యువతకు అండగా నిలిచామని, వరదల సమయంలో బాధితులకు ప్రభుత్వం అండగా ఉండి, వారికి కావలసిన నిత్యవసర వస్తువులు, నష్టపరిహారం అందజేశామని తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇద్దరూ కూడా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తామా బుచ్చిరాజు , మడకం దొరబాబు, తెల్లం వెంకన్న బాబు, ఇరపా రవికుమార్, పంచాయతీ కార్యదర్శి టి.మంగరాజు, ఏఎన్ఎం సూర్యకాంతం, అంగన్వాడి సూపర్ వైజర్ వై.వి.సత్యవతి పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజుపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి జిల్లా కలెక్టర్ కు వినతి...

**అక్షరవిజేత,భీమవరం :**
ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు అనుచిత ప్రవర్తనపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ నయీం అస్మికి మరియు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సోమవారం ఎస్పీ కార్యాలయంలో మరియు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో దళిత నాయకులు వినతి పత్రాన్ని అందించారు. దళిత నాయకులు కోనా జోషప్ మాట్లాడుతూ ఏలూరుపాడు లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీని చించడం పై స్పందించి రఘురామకృష్ణం రాజు ఉద్దేశపూర్వకంగా కేవలం ఒక రాజకీయ పార్టీ కోసం ఒక మతం కులం కోసం కావాలని దురుద్దేశంతో ప్రవర్తించారని, ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజుపై దేశద్రోహం చట్టం కూడా మోపి ఎస్సీ ఎస్ టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచ దేశాల్లో అంబేద్కర్ ను ప్రపంచ మేధావిగా గుర్తించి విగ్రహాలను నిర్మించి గౌరవిస్తు న్నారని, ఈ విధంగా అటువంటి మేధావిని అవమానపరచడం దారుణమని, ఈ సంఘటన దళితుల హృదయాలను గాయపరిచాయని, ఈ సంఘటనను ఎస్సీ ఎస్టీ ఏట్రాసిటీ కేసు కింద నమోదు చేయాలని వారు కోరారు. ఎమ్మెల్యే చేసిన దానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కోనా జోషప్ , పండు అశోక్, ఈది రవి కుమార్ బడుగు అశోక్ ( అడ్వాకేట్ ) కే. నాగరాజు (అడ్వాకేట్ ) సత్య వేణి ఏలూరుపాడు అంబేద్కర్ యూవజన సంఘం తరుపున కోనా రంజిత్, అభిరామ్, ఏసోబు గారు పాల్గొన్నారు





# పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జ్ తలారి వెంకట్రావు జన్మదిన వేడుకలు...

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లాలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవం తీసుకొచ్చే విధంగా కృషి చేస్తామని తూర్పుగోదావరి జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు చెల్లు బోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ,రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు.మంగళవారంనాడు కొవ్వూరు నందు నియోజక వర్గ ఇన్చార్జి తలారి వెంకట్రావు జన్మదిన వేడుకలు మరియు కొవ్వూరు నియోజక వర్గ పార్టీ కార్యలయం ప్రారంభోత్సవం కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారుఅనంతరం నియోజవర్గ పార్టీ కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు..ఈ సందర్భంగా చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పండుగ వాతావరణం లో తలారి వెంకటరావు జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని,ఈ కార్యక్రమా నికి హాజరైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను చూస్తుంటే కష్ట సమయంలో కూడా మేమంతా ఒకటి గా కలిసి ఉంటామనే సంకేతం ఇవ్వడం జరిగిందన్నారుతెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ,బిజెపిపార్టీలతో కలిసి ఎన్డీఏ కూటమిగా రాష్ట్రంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం ప్రజల యొక్క నడ్డిని విరుస్తున్న తీరును ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారని,వారికి బాసటగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందన్నారు..

నియోజకవర్గ స్థాయిలతో పాటు జిల్లా వ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలవంతం చేసేందుకు జక్కంపూడి రాజాను రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులుగా,గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం కలిగిన నన్ను తూర్పుగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమించడం పట్ల మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంటు ఇంచార్జ్ గూడూరు శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రసార కార్యదర్శి తోట రామకృష్ణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్





శ్రీలేఖ, జి ఎమ్మెల్సీ శివరామకృష్ణ, కౌన్సిలర్లు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బదిలీపై వెళ్తున్న అధికారులు

**అక్షర విజేత:విజయనగరం**

జిల్లా ప్రతినిది:రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లాలోని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో వివిధ హెూదాల్లో పనిచేస్తూ ఇతర జిల్లాలకు బదిలీ అయిన పలువురు జిల్లా స్థాయి అధికారులు మంగళవారం జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్‌ను కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. జిల్లాలో డ్వామాలో ఏ.ఓ.గా పనిచేస్తూ జిల్లాపరిషత్ సి.ఇ.ఓ.గా నియమితులైన సత్యనారాయణ, శ్రీకాకుళం జిల్లా డ్వామా పి.డి.గా నియమితులైన సుధాకర్, డ్వామాలో ఏపిడిగా చేస్తూ పశ్చిమగోదావరి జిల్లా పంచాయతీ అధికారిగా బదిలీ అయిన అరుణశ్రీ, అదే జిల్లాకు జిల్లాపరిషత్ సి.ఇ.ఓ.గా బదిలీపై వెళ్తున్న లక్ష్మణ్, విశాఖ జెడ్పీ డిప్యూటీ సిఇఓగా వెళుతున్న రాజ్‌కుమార్ తదితరులు జిల్లా కలెక్టర్‌ను కలిశారు. వారందరినీ జిల్లా కలెక్టర్ అభినందిస్తూ జిల్లాలో వారు అందించిన సేవలను కొనియాడారు. ఆయా జిల్లాల్లో తమకు నియమించిన స్థానాల్లో



సమర్థులైన అధికారులుగా పేరు తెచ్చుకోవాలని అభిలాషించారు.

# రాయలసీమ సాగునీటి రంగాన్ని సత్వరమే గాడిలో పెట్టండి

**అక్షర విజేత. నంద్యాల :**

రాయలసీమ సాగునీటి రంగం శిథిలావస్థకు చేరింది. ఈ పరిస్థితిని అత్యంత ప్రాధాన్యతతో చక్కదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి స్పష్టం చేశారు.మంగళవారం నంద్యాల సమితి కార్యాలయంలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి ఒక ప్రకటనను విడుదల చేసారు.

ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ.శ్రీశైలం రిజర్వాయర్ నిండుకుండలా ఉన్నా, రాయలసీమ ప్రాజెక్టులకు నీరందడం లేదనే విషయాన్ని పౌర సమాజానికి తెలియజేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతను గుర్తు చేస్తూ రాయలసీమ సాగునీటి సాధన సమితి సెప్టెంబర్ 12న నంద్యాలలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ నేపథ్యంలో రాయలసీమ ప్రాజెక్టులను స్థితిగతులు స్వయంగా తెలుసుకొనే నేపథ్యంలో ముందుగా హంద్రీనీవా ప్రాజెక్టు స్థితిగతులు తెలుసుకోవడానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రాయలసీమ జిల్లాల పర్యటనకు విచ్చేసినందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు

2014 - 19 లో టి డి పి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సాగునీటి బడ్జెట్ లో రాయలసీమకు సాగునీటి రంగానికి 17 శాతం నిధులు ఖర్చు చేసిందని జలవనురుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హంద్రీ నీవా ప్రాజెక్టు సందర్భంగా 22.9.2024 న ప్రకటించారు. 2019 - 24 లో వైసిపి ప్రభుత్వం కేవలం 6 శాతం నిధులను మాత్రమే రాయలసీమ ప్రాజెక్టులకు ఖర్చు చేసారని ప్రకటించారు వైసిపి ఆధ్వర్యంలోని ప్రభుత్వం కంటే టిడిపీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం నిధులు అధికంగా కేటాయించినప్పటికీ రాయలసీమ సాగునీటి రంగంలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదు. అందుకు నాలుగు దశాబ్దాలుగా ప్రారంభమైన హంద్రీనీవా ప్రాజెక్టులో భాగమైన పందికోన రిజర్వాయర్ దుస్థితిని సవివరంగా వివరించారు.పందికోన రిజర్వాయర్ కు ప్రస్తుతం నీటిని నింపతున్న లెక్కన నిర్ధేశిత నీటిని నింపడానికి 464 రోజులు పడుతుంది. కానీ సంవత్సరంలో ఉన్నది 365 రోజులే. అంతే కాకుండా పంట కాలం కూడ 90 నుండి 120 రోజులు. ఈ వ్యవదిలో రిజర్వాయర్ కు నీరు అందించలేకపోతే వ్యవసాయం తిరోగమన దిశగా ఉంటుదని ఆవేదన వ్యక్తం చేశారు.హంద్రీనీవా ప్రాజెక్టులో మొట్టమొదటిగా ఉన్న రిజర్వాయర్ పరిస్థితే ఇలా ఉంటే ప్రాజెక్టు చివరన ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం దుస్తితి గురించి వివరించాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు ప్రతి ఎకరాకు నీళ్ళు ఇస్తాం.ప్రజల దాహార్తిని తీరుస్తాం.. అనే వాగ్ధానాలు రాయలసీమను రత్నాల సీమను చేయలేవు. ఒక అడుగు ముందుకు రెండు అడుగులు వెనకకు లాగా ఉన్న రాయలసీమ సాగునీటి రంగాన్ని తక్షణమే గాడిలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని వ్యవసాయ యోగ్యమైన భూమిలో 42 శాతం ఉన్న రాయలసీమకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగునీటి బడ్జెట్ లో 42 శాతం రాయలసీమకు కేటాయించి, రాయలసీమ సాగునీటి రంగంలో పురోగతిని సత్వరమే సాధించడానికి కృషి చెయ్యాలి. అభివృద్ధి చెందిన ప్రాంతాలతో సమానంగా రాయలసీమ సాగునీటి రంగం అభివృద్ధి చెందడానికి ఈ నిధులతో పాటుగా కేంద్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన లేదా వేరే ఫథకాల ద్వారా మరియు స్పెషల్ పర్పస్ వెహికల్ ద్వారా లేదా ప్రపంచ బ్యాంకు రుణాల ద్వారా కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టాలని దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు



# వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసిన ఎస్ఐ

**రామసముద్రం.సెప్టెంబర్ 24 అక్షర విజేత.**

మండలంలోని కుదురుచీమన పల్లి పంచాయతీ మిట్టయంబాడి గ్రామానికి చెందిన చింతల మాధవరెడ్డి కుమారుడు సి. మధుసూదన్ రెడ్డి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు. గత శనివారం పుంగనూరు వెళ్ళొస్తానని వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి రాలేదని తెలిపారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో బంధువుల స్నేహితులను విచారించగా ఎక్కడ ఆచూకీ దొరకలేదని తెలిపారు.దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకట సుబ్బయ్య తెలిపారు.



# పొలం పిలుస్తుంది కార్యక్రమం

**రామసముద్రం. సెప్టెంబర్ 24అక్షర విజేత.**

రామసముద్రం మండలం లోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పశు సంరక్షక శాఖ డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ పశు వులకు,మేకలకు,గొర్రెలకు సకాలంలో టీకాలు వేసుకోవాలని టీకాలు వేసుకోవడం వలన చాలా రకాల జబ్బుల నుండి కాపాడుకో వచ్చునని తెలిపారు.అధిక పాలు దిగుబడికి పాటించాల్సిన మెలు కవులు మరియు సరైన దాన, పచ్చి గడ్డి గాలి, వెలుతురు కలిగిన షెడ్డు ఉన్న ప్రదేశం లో ఉంచాలన్నారు. చాప్ కట్టర్లు కావాల్సిన వారు సిబ్బందిని సంప్రదించాలని ఆయన కోరారు.రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న మండల వ్యవసాయ అదికారి మోహన్ కుమార్ మాట్లాడుతూ రైతులకు 80/సబ్సిడీతో బీడు భూములలో సాగు చేసుకోవడానికి ఉలవలు పంపిణీ చేయడం జరుగుతుందని మన మండలానికి 391క్వింటాళ్లు కేటాయించారని తెలిపారు. ఇ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డెప్ప నాయుడు,మాజీ సర్పంచ్ వెంకటరమణ రెడ్డి,అధికారులతో మాట్లాడుతూ మండలంలో రైతులు పాడి ఆవులు పై జీవనం సాగిస్తున్నారని ఫీడు అధిక ధరలు వలన రైతులు నష్టపోతున్నారని మినీ ఫీడు యూనిట్లు మండలంలో పెట్టాలని మీ పై అధికారులకు ప్రభుత్వ ద్రుష్టికి తీసుకెళ్లాలని ఆయన అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ రెడ్డెప్పనాయుడు, మాజీ సర్పంచ్ వెంకట రమణరెడ్డి, చంద్రారెడ్డి, హరినాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ రెడ్డిశేఖర్,టిడిపి పంచాయతీ అధ్యక్షులు వేణుగోపాల్, స్కూల్ చైర్మన్ కృష్ణప్ప,హరినాయుడు, బి కృష్ణరెడ్డి, అధికారులు డి డి ఎ ఏచ్ సత్యనారాయణ, ఏడి రోహిణి, డాక్టర్ లారెన్స్, ఎ ఒ మోహన్ కుమార్, పంచాయతీ సెక్రటరీ బానుమూర్తి,వి ఆర్ ఓ రెహ్మాన్,అగ్రికల్చర్ సురేష్, భూషణ్,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉలవ విత్తనాల పంపిణీ

**రామసముద్రం.సెప్టెంబర్ 24 అక్షర విజేత.**

మండలంలో రైతులకు సబ్సిడీపై ఉలవలు పంపిణీ చేయునట్లు ఏ ఓ మోహన్ కుమార్ తెలిపారు. మండలానికి 390 క్వింటాళ్ల ఉలవలు వచ్చినట్లు ఆయన తెలిపారు.80 శాతం సబ్సిడీ తో ఉలవలు పంపిణీ చేయడం జరుగును.విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదార పాసు పుస్తకాల, ఆధార్ కార్డుల నకలు తో రైతుసేవా కేంద్రంలో సంప్రదించవలెను 10 కేజీల ధర 870/ సబ్సిడీ -616/ రైతు 174/-చెల్లించాలి. ముందుగా సచివాలయం వెల్లి రిజిస్ట్రేషన్ చేసుకుని డబ్బు చెల్లించిన రైతులకు మాత్రమే ఉలవలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.



## నేడు ప్రజా దర్బార్ కు ఎమ్మెల్యే రాక ఎంపీడీవో భాను ప్రకాష్.

**రామసముద్రం.సెప్టెంబర్ 24 అక్షర విజేత.**

మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాషా రామసముద్రం మండలంలో పర్యటించనున్నట్లు ఎంపిడిఓ బానుప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నడింపల్లి గ్రామం లోని పాఠశాల ఆవరణలో బుధవారం ఉదయం 10 గంటలకు నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఇది మంచి ప్రభుత్వం కార్య క్రమము క్రింద ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందన్నారు.కావున మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలతో హాజరు కావలసినదిగా కోరడమైనది. మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని టిడిపి,బిజెపి,జనసేన నాయకులు,పార్టీ అభిమానులు తరలి రావాలని కోరారు.